LV Prasad Eye Institute

So that all may see

# అనుభవం...

జనవరి 2019

## నేత్ర సంరక్షణ సాంటాక్లాస్



దక్షిణ ఒడిషాలోని గ్రామస్థులకు తమ స్వంత నేత్ర సంరక్షణా సాంటా ఉన్నాడు – ఆయన 800 మందికి పైగా తన సహ గ్రామస్థులకు దృష్టి బహుమానం అందించడంలో సహాయపడిన వ్యక్తి. తనకై పరిమిత వనరులున్నాగానీ, ఈ పెద్దాయన వీరందరినీ బెర్హంపూర్‌లోని మన అర్జున్ వనే ఐ సెంటర్‌కు వెళ్ళమని నిస్వార్థంగా ప్రోత్సహించడమే కాకుండా, తరచుగా వారిని స్వయంగా వెంటబెట్టుకుని తీసుకువచ్చేవారు. చాలామందికి రవాణాకై ఆర్థిక సహాయం చేసేవారు. ఫాలో–అప్ సందర్శనలతోసహా చికిత్స అంతటికీ వారు కట్టుబడి ఉండేటట్లు ఆయన చూసుకునేవారు. ఉచితంగా ఆయనకు విజయవంతంగా చేయబడిన శుక్ల శస్త్రచికిత్సనుంచి ఆయన ప్రేరణ పొందారు. అంతేకాక, తనకన్నా అవసరం ఎక్కువ ఉన్నవారికి ఇవ్వమంటూ, బహుమానంగా ఆయనకు ఇచ్చిన ఉచిత కళ్ళద్దాలను నిరాకరించారు కూడా. “ఆయన తెలుగు మాట్లాడతారు, నేను ఒరియా మాట్లాడతాను. మా మధ్య భాషా సమస్య ఉన్నప్పటికీ, నాకు ఆయనతో ఒక బలమైన అనుబంధం ఏర్పడింది. ఎల్విపిఇఐలో మాకందరికీ ఆయన ఒక ప్రేరణ. నిస్వార్థంగా ఇవ్వడానికి నిజమైన నిర్వచనం మాకు ఆయన నేర్పారు” అంటారు రమానందన్ మిశ్రో, ఒడిషాలో ఎల్విపిఇఐ ద్వితీయశ్రేణి కేంద్రం అడ్మినిస్ట్రేటర్.

బాష్ & లాంబ్ స్కూల్ ఆఫ్ ఆప్టోమెట్రీ (బిఎల్ఎస్ఓ) ఆప్టోమెట్రీ పట్టభద్రురాలు నవ్యరేఖ తన పట్టాను అందుకున్న తరువాత ఈ పంక్తులను రాసింది.



నేను గర్వపడేలా చేసిన క్షణం
నాకు నమ్మకం కలిగించిన క్షణం
నేను జీవించగలననే అనుభూతి కలిగించిన క్షణం
నేనే అనే అనుభూతి కలిగించిన క్షణం
ఎంతో గర్వం మరియు ఇందుకు దోహదంచేసిన నా ప్రియతములకు
అపార కృతజ్ఞత


మాకు మద్దతునివ్వండి

Program Expenses
Administrative Expenses

మీ విరాళం ప్రతి 100లో 95 పేదలకు
సేవలనందించడానికి నేరుగా ఉపయోగించబడుతుంది.